నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శుక్రవారం 1 డిసెంబర్ 2023 | SURYAPET | పేజీలు : 8
FRIDAY, DECEMBER 1, 2023 | | PAGES

# పోలింగ్.. 84.83శాతం

జిల్లాలో సజావుగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

2018 కంటే తగ్గిన పోలింగ్ శాతం

తుంగతుర్తిలో అత్యధికంగా 87.51 శాతం పోలింగ్ నమోదు

సూర్యాపేటలో అత్యల్పంగా 79.95 శాతం మాత్రమే ఓట్లు



ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



3లో..

సూర్యాపేట పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సూర్యాపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న యువతి

### జిల్లాలో ఓట్లు, పోలింగ్ శాతం వివరాలు

| నియోజకవర్గం | మొత్తం ఓట్లు | పోలింగ్ శాతం |
|---|---|---|
| సూర్యాపేట | 2,41,799 | 79.95 |
| తుంగతుర్తి | 2,55,017 | 87.51 |
| కోదాడ | 2,41,554 | 85.38 |
| హుజూర్‌నగర్ | 2,47,592 | 86.31 |
| మొత్తం | 9,85,962 | 84.83 |



ఆయా నియోజకవర్గాల్లో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు మల్లయ్య యాదవ్, కిశోర్, సైదిరెడ్డి

ఉదయం నుంచే బారులు దీరిన ఓటర్లు

మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటెత్తిన ఓటర్లు

కొన్నిచోట్ల రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

ఈవీఎంలలో భద్రంగా 92 మంది అభ్యర్థుల భవితవ్యం



జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. ఒకటీ రెండు చోట్ల ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించడం మినహా ఎలాంటి సాంకేతిక సమస్యలు సైతం ఎదురు కాలేదు. జిల్లాలో 4 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 5గంటల తర్వాత కూడా పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూలైన్లలో నిల్చుని రాత్రి వరకు ఓపికగా ఉండి ఓటేశారు. 2018 ఎన్నికలతో పోలిస్తే ఈ సారి పోలింగ్ శాతం 1.72 శాతం తగ్గింది. గతంలో 86.55 శాతం ఓట్లు నమోదు కాగా ఈ సారి 84.83కు తగ్గింది. యువతతోపాటు పట్టణాల్లో నివసిస్తున్న వాళ్లు సైతం సొంతూర్లకు తరలివెళ్లి పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధికంగా 87.51 శాతం పోలింగ్ నమోదైంది. సూర్యాపేట నియోజకవర్గంలో అత్యల్పంగా 79.95 పోలింగ్ శాతం నమోదైంది. నాలుగు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన మొత్తం 92 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తం కాగా వాటిని అన్ని నియోజకవర్గాల భారీ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించారు. ఈ నెల 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనున్నది.

*– సూర్యాపేట, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)*

# అంచనాల్లో అభ్యర్థులు

తమదే విజయం అంటూ అన్ని పార్టీల అభ్యర్థుల ధీమా

బూత్‌ల వారీగా తమకు వచ్చిన ఓట్లపై లెక్కలు

ఏయే ప్రాంతాల్లో ఆధిక్యం లభిస్తుందనే దానిపై అంచనా

ఎవరికి వారుగా విశ్లేషణల్లో మునిగిపోయిన జిల్లా జనం

ఆదివారం ఓట్ల లెక్కింపు... మధ్యాహ్నానికే ఫలితాలు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఇక లెక్కింపు మాత్రమే మిగిలింది. కానీ పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుండగానే గెలుపోటములపై అంచనాల లెక్కలు మొదలయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు తమది గెలుపంటే తమదేనన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఎక్కడక్కడ తమకు ఎన్ని ఓట్లు లభించాయో విశ్లేషిస్తున్నారు. అభ్యర్థులు, వారి విజయం కోసం కృషి చేసిన అనుచరులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇవే లెక్కల్లో మునిగి తేలుతున్నారు. పెరిగిన పోలింగ్ శాతం, ఆయా గ్రామాలు, పట్టణాల్లో జనం నాడిని విశ్లేషిస్తూ జిల్లా జనం సైతం ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ నెల 3న నల్లగొండలో 6, సూర్యాపేటలో 4, భువనగిరిలో 2 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఇప్పటికే ఈవీఎంలను ఆయా జిల్లా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపరిచారు. ఈవీఎంలు అయినందున మధ్యాహ్నం ఒంటి గంట వరకే పూర్తి ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)*



6లో..

సూర్యాపేటలోని స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్న ఈవీఎంలు